## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన టాస్క్ పోర్స్ ఏడిప



3 లో..

తెలుగు దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం 08, జూన్ 2024



ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

# 104 సిబ్బంది ఇబ్బందులను తీర్చే వారెవరు...?

-సకాలంలో తమ జీతాలు చెల్లించండి.

-మానసిక ఆవేదనకు లోనై మృతి ఒడిలోకి చేరుకుంటున్న 104 సిబ్బంది.

-ప్రభుత్వం ఆదుకోవాలంటూ ఆవేదన చెందుతున్న ఉద్యోగులు.

2 లో..




**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** 104 బండి నూరేళ్ళ జీవితం ఇచ్చేనండి అంటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి మెరుగైన వైద్య చికిత్సల కోసం గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్యం అందడం కొరకు 104 వాహనాలను ఏర్పాటు చేశారు. వీరి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో, ఆదివాసి, గిరిజన, ఏజెన్సీ లో ఉన్న తండా ప్రాంతాల్లో నెల నెల మీ ఊరిలో ఆరోగ్య సేవలు అంటూ (ఫిక్సడ్ డే) కార్యక్రమం లో భాగంగా బిపి, షుగర్, ఫీట్స్, ఆస్తమా, గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడే వారికి 104 వాహనం ద్వారా వైద్య సేవలు అందించడం జరిగేది. ప్రతి ఒక్క 104 వాహనంలో డాక్టర్, డ్రైవర్, ఫార్మసిస్ట్, లాబ్ టెక్నీషియన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, సెక్యూరిటీ గార్డు ఉంటారు.

## గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలకు ఏర్పాట్లు అన్ని పూర్తి

-జిల్లా వ్యాప్తంగా 21 సెంటర్లు

-పరీక్షకు హాజరు కానున్న 8,875 మంది అభ్యర్థులు

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల



2 లో..

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

-పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

-ఎస్పీ రోహిత్ రాజు



2 లో..

## పాఠశాలలకు సకాలంలో ఏకరూప దుస్తులు అందజేయాలి

-మండల ప్రత్యేక అధికారిణి సులోచన రాణి



3 లో..

## చిన్నారుల ప్రతిభకు ఎమ్మెల్యే ప్రశంస..

-మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారే..

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని మాజీ సర్పంచ్ బోడా పద్మ- శ్రీకృష్ణ దంపతుల కుమారుడు, కుమార్తెను అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అభినందించారు. ఇటీవల విడుదలైన నీట్- 2034 పరీక్షల్లో మంచి ప్రతిభ కనబడచి మెరుగైన ఫలితాలు సాధించిన చిన్నారులను లక్ష్మణ్ సాహిత్, హిమ వర్షిని వారి తల్లిదండ్రులను శుక్రవారం మండల పర్యటనలో భాగంగా వారి ఇంటికి వచ్చి చిన్నారులకు  సెలవా కప్పి సత్కరించి స్వీట్లు తినిపించి అభినందించారు. మునుమందు రోజుల్లో విద్యా రంగంలో మెండుగా రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే ఆశీర్వదించారు.



# 104 సిబ్బంది ఇబ్బందులను తీర్చే వారెవరు...?




ఏ గ్రామానికి వెళ్తారో ఆ గ్రామానికి సంబంధించిన సూపర్వైజర్, హెల్త్ అసిస్టెంట్, ఫస్ట్ ఏఎన్ఎం, సెకండ్ ఏఎన్ఎం, ఆశా వర్కర్లు పాల్గొని తగిన వైద్య సేవలు అందించేవారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న రోగులకు కౌన్సిలింగ్ కూడా ఇచ్చేవారు. గత ప్రభుత్వం 104 వాహనాల సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత మొదటి అసెంబ్లీలో మండలానికి ఒక 104 వాహనం ఇస్తాను అని చెప్పిన గత ప్రభుత్వ ముఖ్యమంత్రి తర్వాత కనీసం కొట్లాడి తెచ్చుకున్న బంగారు తెలంగాణ లో 104 ఉద్యోగస్తులను తిరిగి కూడా చూడకపోగా 104 వాహనాన్ని గత ప్రభుత్వం 2021 అక్టోబర్ లో రద్దు చేసి 104 వాహనంలో పనిచేసే ఉద్యోగస్తులను టీహబ్, డిఏం.అండ్.హెచ్ఓ, పి.హెచ్.సి, సి.హెచ్.సి, జి.జి.హెచ్ ఇతర శాఖలలో సర్దుబాటు చేసి 104 ఉద్యోగస్తులను వివిధ రకాల పనులకు వారిని కేటాయించడం జరిగింది. ఏ ప్రభుత్వం వచ్చినా 1వ తేది వారికీ చెల్లించాల్సిన వేతనం సకాలంలో చెల్లింపులు చేస్తాం అని ప్రభుత్వాలు చెబుతున్న ఆర్థిక శాఖ అధికారులు మాత్రం 104 ఉద్యోగస్తుల మీద కొంచెం కూడా కనికరం చూపించకుండా ఆరు నెలలు గడిచిన జీతాలు వేయటం లేదు. ఇప్పటికి తెలంగాణ రాష్ట్రంలో 104 ఉద్యోగస్తులకు ఆరు నుంచి ఏడు నెలల జీతం రావాలి ఇప్పుడున్న కొత్త ప్రభుత్వం 104 సిబ్బందిని ప్రతి నెల సకాలంలో జీతాలు చెల్లించి వారి కుటుంబాలని ఆదుకోవాలని వారు ప్రభుత్వన్ని వేడుకుంటున్నారు. అదేవిధంగా 104 సిబ్బందిని రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం నియమించడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ప్రస్తుత ప్రత్యేక తెలంగాణ వరకు గత 16 సంవత్సరాలుగా వారు విధులు నిర్వహించడం జరిగింది. సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగస్తులుగా పరిగణించటానికి అన్ని అర్హతలు ఉన్న ప్రభుత్వం వారిని రెగ్యులర్ చేయడం లేదు. రెగ్యులర్ చేయకపోయినా కనీసం కాంట్రాక్టులోకి తీసుకుని ట్రెజరీ ద్వారా జీతాలు ఇప్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం 104 వాహనాలు రద్దు చేసిన తర్వాత మానసిక ఆవేదనకు గురి అయ్యి ముగ్గురు డ్రైవర్లు గుండెపోటుతో మరణించడం జరిగింది వీరి చావులకు గత ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించకపోగా సిబ్బందిపై నిర్లక్ష్యంగా వ్యవహరించి సకాలంలో వారిని ఆదుకోకపోగా వారి కుటుంబాలను రోడ్డు పాలు చేశారు. ముఖ్యంగా గత నెల భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సెక్యూరిటీ గార్డ్ 2019 కోవిడ్ సమయంలో విధుల్లో అనేకమంది రోగుల కోసం తన వృత్తి రీత్యా సేవలందించినప్పటికీ అతను కరోనా బారిన పడ్డాడు కొంతకాలం తర్వాత ఆరోగ్యం మరింత క్షీణించింది తనకి సంబంధించిన ఈఎస్ఐ కార్డు పనిచేయందున ఆరోగ్య అవసరాల నిమిత్తం కొన్ని లక్షల రూపాయలు డబ్బులు అప్పు తీసుకొని ఆర్థికంగా స్తోమత లేక ఆ తీసుకున్న అప్పు తీర్చలేక మానసిక ఆవేదనకు గురి అయ్యి మానసికంగా క్రుంగి మరణించడం జరిగింది. సిబ్బంది పడుతున్న ఇబ్బందులను ప్రస్తుత ప్రభుత్వం అర్థం చేసుకుని క్రమం తప్పకుండా వారి వేతనాలను చెల్లిస్తూ వీరిపై ఆధారపడిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని వారు వేచి చూస్తున్నారు.

## చిన్నారుల ప్రతిభకు ఎమ్మెల్యే ప్రశంస..

అనంతరం ఇటీవల అకాల వర్షం ఈదురుగాలికి చెట్టుకొమ్మలు విరిగి వెంకటాపురం గ్రామానికి చెందిన మెచ్చు రాఘవమ్మ కి గాయాలై వైద్యశాలలో చికిత్స అనంతరం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను ఎమ్మెల్యే పరామర్శించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని చికిత్సపరంగా ఎల్లప్పుడూ సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, నాయకులు పర్సా వెంకటేశ్వరావు, ఎల్హెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా చెన్నయ్య, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్షలకు ఏర్పాట్లు అన్ని పూర్తి

కొత్తగూడెం, సూర్య(మేజర్న్యూస్)- జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలక అనుగుణంగా జిల్లాలో పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటిసారిగా బయోమెట్రిక్ పద్ధతిన పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. జిల్లాలో మొత్తం 8,875 మంది పరీక్షలకు హాజరుకానున్నారని, ఇందుకుగాను జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. జూన్ 9న ఉదయం10:30 మధ్యాహ్నం 1:00 గంట వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతిస్తామని, 10 గంటలకు పరీక్ష కేంద్రాల ప్రధాన గేట్లు మూసివేస్తారని తెలిపారు. సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ సంబంధించిన వస్తువులు పరీక్ష కేంద్రాల్లోనికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబడవని తెలిపారు. పరీక్షకు హాజరయ్యు అభ్యర్థులు ఒకరోజు ముందే తమ పరీక్ష కేంద్రాన్ని తెలుసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు హాల్ టికెట్స్ టీఎస్పీఎస్సీ సైట్ నుంచి డౌన్లోడ్ వేసుకోవచ్చు అని తెలిపారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 9 గంటలకే చేరుకోవాలని అన్నారు.

## ఈసం భద్రన్న కు విప్లవ జోహార్లుఅర్పించిన సిఐటియు నేతలు.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని కొమరారం పీ హెచ్ సీ ఆశా వర్కర్ ఈసం రాధ భర్త సిపిఐ (ఎంఎల్) పార్టీ ఇల్లందు డివిజన్ కమిటీ సభ్యులు, మాణిక్యారం గ్రామస్తుడు ఈసంభద్రన్న అనారోగ్యంతో తుది శ్వాస విడిచారు. ఆయన మృతికి సీఐటీయూ ఇల్లందు డివిజన్ తీవ్ర సంతాపాన్ని తెలిపి ఆయన భౌతిక కాయానికి పూలమాలులు వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి,మధ్యాహ్న భోజన కార్మిక యూనియన్ (సీఐటీయూ) జిల్లా కార్యదర్శి సుల్తానా, ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) జిల్లా నాయకురాలు చీమల రమణ , మన్యం మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## 9న జ్యూనియర్ సివిల్ జడ్జి మోడల్ టెస్ట్



కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)- ఈ నెల 23న తెలంగాణ హై కోర్టు వారు నిర్వహించనున్న జ్యూనియర్ సివిల్ జడ్జి స్క్రీనింగ్ టెస్ట్ ను యువ న్యాయవాదులు విజయవంతంగా ఎదుర్కోవడంలో సహాయ పడేందుకు నమూనా మోడల్ టెస్ట్ ను కొత్తగూడెంలో ఈ నెల 9న నిర్వహింవహనున్నట్లు ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.వి. ప్రసాద రావు, రమేష్ కుమార్ మక్కడ్ తెలిపారు. ఏ.ఐ.ఎల్.యు. ఆధ్వర్యంలో నిర్వహించే ఈ పరీక్ష, కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాలులో ఉదయం 10.30 గంటలకు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాపితంగా అన్ని జిల్లా కేంద్రాల్లోని మోడల్ టెస్ట్ నిర్వస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పరీక్షలో పాల్గొనదలచిన వారు తమతో పాటు కిలారు పురుషోత్తం రావు, పి.కిషన్రావు, ఎస్. వెంకట నర్సయ్య, జె.శివారాంప్రసాద్లను సంప్రదించవల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

## అల్ ఇండియా ట్రైబుల్ ఫొరం( ఏఐటిఎఫ్ ) రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి.



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్న్యూస్)- జూన్ 9న కొత్తగూడెంలో ఆల్ ఇండియా ట్రైబుల్ ఫోరం రాష్ట్ర స్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఆల్ ఇండియా ట్రైబుల్ ఫోరం నాయకురాలు కల్తీ సుభద్ర పిలుపు నిచ్చారు. శుక్రవారం ఇల్లెందు మండలంలోని వేములవాడ, ధనియాలపాడు,గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్తీ సుభద్ర మాట్లాడుతూ, ఆదివాసిలను అడవులనుండి తరిమి వేసి అడవిలోని విలువైన ఖనిజసంపదను,భూములను కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు,మోడీ ప్రభుత్వం, తెలంగాణ రాష్ట్రంలో మొన్నటి, కె,సి,ఆర్, ప్రభుత్వం ఆదీవాసి ప్రజలపై, తీవ్రమైన నిర్బంధం ప్రయోగించి, వేలాది మందిపై అనేక అక్రమకేసులు బనాయించి, జైళ్ళలో నిర్బంధించి, పోడుభూములను అక్రమించారన్నారు. కేంద్రంలోనీ మోడీ ప్రభుత్వం ఛత్తీస్గఢ్ ఓడిస్సా, బీహరు, జార?ండ్ రాష్ట్రలలో ఆదీవాసిలను అంతమొందించెందుకు సాయిద బలాగాలను రంగంలోకి దింపి వందలాది మంది అదీవాసి బిడ్డలను, కాల్చి చంపుతున్నారన్నారు. ఆదివాసీలపై జరిగే దాడులను అరికట్టాలని, ఆడవులలో ఆదివాసీలకు జీవించే హక్కుల పరిరక్షణ కోసం, దేశవ్యాప్తంగా ఆదివాసిలు ఐక్యమై, సంఘటిత శక్తిగా చేయాలానే కార్యక్రమంతో ఆల్ ఇండియా ట్రైబుల్ ఫోరం పిలుపులో భాగంగా కొత్తగూడెంలో జరగు రాష్ట్ర సదస్సును ఏర్పాటు చేశామని, ఆదీవాసీ కులపెద్దలు, విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ సదస్సును విజయవంతం చెయ్యాలని పిలుపు నిచ్చారు.

## గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

కొత్తగూడెం క్రైమ్, సూర్య(మేజర్న్యూస్) -తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్సి) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున అన్ని రకాల భద్రతాపరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 21 సెంటర్లలో మొత్తం 8,875 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా భద్రతాపరంగా , ఇతర శాఖల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని, ఎవ్వరూ కూడా పరీక్ష కేంద్రం పరిసరాలలో తిరగటానికి విలులేదన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో ఎలాంటి జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ షాపులు తెరిచి ఉంచరాదని తెలియజేసారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అభ్యర్థులను అనుమటించడం జరుగుతుందని, అభ్యర్థులు బయోమెట్రిక్,వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించాలని సూచించారు.



# బడిబాటను విజయవంతం చేయాలి





టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– మండలపరిధిలోని అన్ని గ్రామాలలో అర్హత గల ప్రతి విద్యార్థి బడిబాట పట్టే విధంగా తల్లిదండ్రులకు వివరించి ఈనెలలోజరిగే బడిబాటను విజయవంతం చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి విద్యా చందన అన్ని శాఖల అధికారులకు ఆదేశించారు. శుక్రవారం టేకులపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరానికి గాను బడిబాట కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని, గ్రామాల్లో పాఠశాలకు వెళ్లకుండా ఉన్న విద్యార్థులను గుర్తించి, ,ప్రతి ఒక్కరిని ప్రభుత్వ పాఠశాలకు పంపి విధంగా కృషి చేయాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు వినిపిస్తున్న సౌకర్యాల గురించి, గ్రామాలలో ప్రస్తుతం ప్రచారం చేసి ,ఎన్రోల్మెంట్ శాతాన్ని పెంచాలని సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలను బలోపేతం చేసి, గుర్తించిన పనులన్నీ సకాలంలో పూర్తి చేయాలని, విద్యార్థులు పాఠశాలకు వచ్చేనాటికి తాగటానికి మంచినీరు, మరుగుదొడ్ల సౌకర్యం, విద్యుదీకరణ ఫ్యాన్లు ఏర్పాటు, కరెంటు సౌకర్యం లోటు లేకుండా చూడాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం ఇవ్వదలచిన రెండు జతల ఏకరూప దుస్తులను ఈనెల 8 తేదీ వరకు పాఠశాలలకు అందజేయాలని స్థానిక ఏపిఎం రవికుమార్ కు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా నోడల్ అధికారి సైదులు, తాసిల్దారు నాగ భవాని, మండల పరిషత్ అధికారి రవీందర్, మండల సమాఖ్య ఏపిఎం రవికుమార్, మండల నోడల్ అధికారి జగన్, సర్ఫ్ ఐకెపి, ఐకెపి సిసి లు వివోఏలు, మండల కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, అంగన్వాడి సూపర్వైజర్లు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి బడి బాట



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్న్యూస్)– బడిబాటలో భాగంగా మండలం శ్రీనగర్ కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పరిధిలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతిరాణి ఆధ్వర్యంలో ఇంటింటికి బడి బాట కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. అర్హత ఉన్న పిల్లలను పాఠశాలలో చేర్పించాలని ప్రచారం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న ఉచిత సౌకర్యాల గురించి తెలియజేశారు.సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ లో కూడా సీట్లు ఉన్నాయని, పిల్లలను చేర్పించాలని బిసి హాస్టల్ వెల్ఫేర్ అధికారి హిమంతరావు బీసీ హాస్టల్స్ లో చేరాలని కోరారు. టీచర్ శౌరిఇన్నయ్య, విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రైతులుకు అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

**–మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – స్థానిక సొసైటీ కార్యాలయంలో పచ్చిరొట్ట విత్తనాలు జిలుగులు, జనములు, ఎరువులు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఖరీఫ్ సీజన్ రానున్న తరుణంలో రైతులకు వ్యవసాయానికి ఉపయోగపడే జీలుగు, 300 క్వింటాలు, జనములు, 144 క్వింటాలు ఇప్పటికే రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలోనే ఇంకా 60 క్వింటాలు జీలుగులు అందుబాటులో ఉన్నాయని విత్తనాలు కావలసిన రైతులు విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ దిశలోనే రైతులకు ఎప్పటికప్పుడు విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు.

## ధాన్యానికి రూ 500 బోనస్ ఇస్తారో లేదో ప్రభుత్వం తేల్చి చెప్పాలి - సురకంటి



అశ్వాపురం, సూర్య(మేజర్ న్యూస్) – తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఏ సన్న రకం ధాన్యానికి రూ 500 బోనస్ ఇస్తారో లేదో దానికి సంబంధించిన ధాన్యం రకాలను ప్రకటించాలని తెలంగాణ జనం సమితి పార్టీ అశ్వపురం మండల అధ్యక్షుడు సురకంటి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేసారు. రైతుల్లో నెలకోన్న అయోమయ పరిస్థితిని పొగోట్టల్సన బాధ్యత ప్రభుత్వానికి ఉందన్నారు.

## పాఠశాలలకు సకాలంలో ఏకరూప దుస్తులు అందజేయాలి

**–మండల ప్రత్యేక అధికారిణి సులోచన రాణి**



చుంచుపల్లి,సూర్య (మేజర్న్యూస్)– మండలపరిధిలో డ్రైడే – ఫ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా మండలంలోని బాబు క్యాంప్ పాఠశాలలో నిర్ణయించబడిన కుట్టు మిషన్ల టైలర్ల వద్ద ఏకరూప దుస్తుల కుట్టు విధానాన్ని మండల ప్రత్యేక అధికారిణి సులోచన రాణి పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన పాఠశాలలు పున: ప్రారంభమవుతున్న సందర్భంగా త్వరితగతిన ఏకరూప దుస్తులు కుట్టడం పూర్తిచేయాలని , కుట్టిన దుస్తులను సంబంధిత పాఠశాలలకు సకాలంలో అందజేయాలని తెలిపారు. పాఠశాలలు ప్రారంభమవుతున్నందున గ్రామపంచాయతీలు తమ పరిధిలో ఉన్నటువంటి అన్ని పాఠశాలల్లో పారిశుద్ధ్యం, పిచ్చి మొక్కల తొలగింపు, మరుగుదొడ్లు, మూత్రశాలలను శుభ్రపరచాలని పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠశాలలను పారిశుద్ధ్యం పరంగా సిద్ధంగా ఉంచాలని సూచించారు.అదేవిధంగా మిషన్ భగీరథ మొబైల్ యాప్ ద్వారా చేయబోవు సర్వేను గ్రామ పంచాయతీల వారీగా సకాలంలో పూర్తి చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి గుంటి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన టాస్క్ పోర్స్ ఏడిఏ



పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– మండలంలొ గల ఎరువుల దుకాణాలలో శుక్రవారం అశ్వరావుపేట టాస్క్ పోర్స్ వ్యవసాయ శాఖ ఏడిఏ అఫ్జల్ బేగం తనిఖీలు నిర్వహించారు. ఎరువుల దుకాణ యజమానులు నకిలీ విత్తనాలు అమ్మినట్టయితే వారిపై కఠిన చర్యలు తీసుకొని లైసెన్స్ రద్దు చేస్తామని అన్నారు. రైతులందరూ కూడా లైసెన్సు కలిగిన దుకాణంలోనే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కొనాలని తెలిపారు. ప్రతి రైతు కూడా వారు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు రసీదు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు డివిజన్ ఏవో రామశివరావు, కరకగూడెం ఏవో చటర్జీ, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు కొమరం లక్ష్మణరావు, రమేష్, ప్రశాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి ఫోరం రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయండి

**–ఏఐటిఎఫ్ నాయకులు ఈసం కృష్ణ**




గుండాల, సూర్య (మేజర్ న్యూస్) – ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం (ఏఐటిఎఫ్ ) ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈనెల తొమ్మిదవ తారీకున జరిగే రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం నాయకులు ఈసం కృష్ణ, పూసం కృష్ణ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని చీమల గూడెం, కాచనపల్లి గ్రామాలలో జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ స్వతంత్రం వచ్చిన నాటి నుండి ఎంతోమంది పాలకులు మారారు గాని ఆదివాసీల సమస్యలు పరిష్కరించటంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో 1/70, పీసా లాంటి చట్టాలు ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం2022 నూతన అటవీ సంరక్షణ నియమాలు తీసుకువచ్చి ఆదివాసులకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు.ఆదివాసీల కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ అవి కాగితాలకే పరిమితమై ఆచరణకు నోచుకోవట్లేదని ఆందోళన వ్యక్తం చేశారు.ఇందులో భాగంగానే ఈనెల తొమ్మిదో తారీఖున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగేరాష్ట్రస్థాయి సదస్సుకు ఆదివాసీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసి ట్రైబల్ ఫోరం ఏఐటిఎఫ్ నాయకులు కల్తీ రాంబాబు, మోకాళ్ళ ప్రసాద్, మోకాళ్ళ రమణయ్య, పేనక మల్లేష్,పేనక లక్ష్మీనారాయణ, పూసం మల్లేష్, ముడిగలక్ష్మీనారాయణ, పూనెం సత్యం తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల దుకాణాల తనిఖీ

ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని చాపరాలపల్లి, ములకలపల్లి, జగన్నాధపురం, పూసుగూడెం లోని విత్తనాలు , పురుగుమందుల దుకాణాలను వ్యవసాయ శాఖ ఇంటర్నల్ స్క్వాడ్ మణుగూరు ఏడిఏ బి తాతా రావు, స్థానిక ఏఓ కరుణామయి కలసి శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విత్తనాల దుకాణాల యజమానులు స్టాక్ బోర్డ్ ఏర్పటు చేయాలని, కొనుగోలు, అమ్మకానికి సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు రికార్డులలో నమోదు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబిస్తే అధికదిగుబడులు తోపాటు భూమి కూడా సారవంతంగా అవుతుందన్నారు. జీలుగులకు బదులుగా, పెసర, వంటి పప్పు ధాన్యాలను వాడితే రైతుల ఆర్థికాభివృద్ధి తోపాటు, భూమి సైతం సారవంతం అవుతుందన్నారు. సేంద్రియ ఎరువులు వాడడం వలన ఖర్చు తగ్గడంతో పాటు దిగుబడి పెరుగుతుందని, సేంద్రియ వ్యవసాయానికి ప్రతి రైతు ఓ ఆవు ను పెంచుకోవాలని కోరారు.



# దమ్మపేటలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం..





**-బడి ఈడు పిల్లలను బడికి పంపాలని సూచన..**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరక్షరాస్యతను రూపుమాపే దిశలో ఏర్పాటుచేసిన బడిబాట రెండో రోజు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు షేక్ మస్తాన్ వలి ఆధ్వర్యంలో పట్టణంలోని అర్బన్ కాలనీ లో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఇంటింటా సర్వే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడి ఈడు పిల్లలను బడికి పంపాలని పిల్లల తల్లిదండ్రులను కోరుతూ బడిబాట కార్యక్రమం పై అవగాహన కల్పిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆరవ తరగతిలో చదువు ఆపేసిన ఎనిమిది మంది పిల్లలను గుర్తించి తరగతులలో చేర్పించారు. ఈ దిశలోనే 9వ తరగతి చదివి ఆపేసిన ఒక విద్యార్థిని బడిలో చేర్పించడం జరిగింది. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు షేక్ మస్తాన్ వలి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిల్లల చదువులు పట్ల వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసి పిల్లల చదువుల పై ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. ఈ దిశలోనే బడి ఈడు పిల్లలను తల్లిదండ్రులు బడిలో చేర్పించి పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరాచారి, పీఎస్ఆర్ ఆంజనేయులు, అర్బన్ కాలనీ ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేటి ఓటమే...రేపటి గెలుపుకు మార్గాన్ని చూపిస్తుంది

**-జిఎం జాన్ ఆనంద్**

**-జర్నలిస్టులు వర్సెస్ సింగరేణి ఉద్యోగుల ఫ్రెండ్లీ క్రికెట్ పోటీ**





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)– ఓటమి చెందినంత మాత్రాన నిరాశ చెందవద్దని, రేపటి రోజు అదే గెలుపుకు మార్గాన్ని చూపెడుతుందని సింగరేణి కాంగ్రెస్ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ అన్నారు. శుక్రవారం స్థానిక 24 ఇంక్లైన్ సింగరేణి గ్రౌండ్ లో జర్నలిస్టులు సింగరేణి ఉద్యోగులకు మధ్య ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్ నువ్వు ప్రారంభిస్తూ ఆయన మాట్లాడారు. అంతేకాకుండా క్రీడలు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయని, మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి ఎంతగానో తోడ్పడుతాయన్నారు. క్రీడలలో గెలిచినవారు గర్వపడకుండా, ఓడిన వారు నిరుత్సాహపడకుండా ఉండాలని సూచించారు. క్రీడాలలో ఓడినవారు ఓటమికి గల కారణాలను తెలుసుకొని మరల పునరావృతం కాకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఓటమి గెలుపుకు నాంది అని, ఓటమి చెందినప్పుడే గెలుపు కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జరిగిన క్రికెట్ మ్యాచ్ లో టాస్ గెలిచి ప్రెస్ క్లబ్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకుంది. సింగరేణి జట్టు 12 ఓవర్లలో 111 రన్స్ సాధించింది. 112 లక్ష్య సాధనలో ప్రెస్ క్లబ్ జట్టు 82 పరుగులు చేయడం జరిగింది. విజేతగా నిలిచిన సింగరేణి జట్టును ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ కప్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య, కెఓసి పిఓ శ్రీనివాస్, అధికారుల సంఘం నేత బోడ నాగేశ్వరరావు, గుర్తింపు సంఘ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ కె. సారయ్య, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, డీజీఎం పర్సనల్ జీవి మోహన్ రావు, పర్యావరణ అధికారి ధనుంజయ రెడ్డి, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, ప్రెస్ క్లబ్ జట్టు కెప్టెన్ ఎస్. ఎల్. శ్రీకాంత్, ప్రెస్ క్లబ్ సభ్యులు, సింగరేణి ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలను తక్షణమే అరికట్టాలి

**-రైతులకు నాణ్యమైన అన్ని రకాల విత్తనాలు సరఫరా చేయాలి**

**-రైతులను అక్రమంగా దోచుకునే వడ్డీ వ్యాపారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి**

**-తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య డిమాండ్**



ములకలపల్లి,సూర్య(మేజర్ న్యూస్) – నకిలీ విత్తనాలను వెంటనే అరికట్టాలని రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని రైతులకు విత్తనాలు ఎరువులు అధికారులు అందుబాటులో ఉంచాలన్నారు. రైతులకు రూ2 లక్షల రైతు రుణమాఫీ ఒకే ఒకే దఫాలో చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా మొత్తంలో వడ్డీ వ్యాపారులు విచ్చలవిడిగా రైతుల దగ్గర దోచుకుంటున్నారని వడ్డీ వ్యాపారులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూక మామిడి ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులందరికీ చివరి కాలువ రైతులకు పంటలు పూర్తి దశ వరకు అధికారులు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి పంటలపై అవగాహన కల్పించాలన్నారు. రైతులకు 24 గంటల కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ, సంఘం మండల కార్యదర్శి భూకం రవికుమార్, వర్షా శ్రీరాములు, గోపగాని లక్ష్మీ నరసయ్య,శనగాని వినోద్, శ్రీదేవి, గడ్డం వెంకటేశ్వర్లు,కోర్సా వెంకటేశ్వర్లు, కుర్సం ముత్యాలు, గుగులోతు హేమాని,పెంకె భద్రయ్య, పోడియం సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఫ్రైడే నీ డ్రైడే గా పాటించాలి

**– మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజా**

చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)–ప్రతి శుక్రవారం ఫ్రైడే ను డ్రైడేగా పాటించాలని చంద్రుగొండ మండల వైద్యాధికారి డాక్టర్ కనకం తనూజా సూచించారు. శుక్రవారం డ్రై డే కార్యక్రమం లో భాగంగా అయ్యన్నపాలెం గ్రామంలో వైద్య సిబ్బందితో కలిసి ఆమె డోర్ టు డోర్ డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా ఇంటి పరిసరాలలో మురుగునీరు నిలువ లేకుండా చూసుకోవాలన్నారు. అలాగే వాడి పడేసిన కొబ్బరి బోండాలు, వాటర్ బాటిల్స్, పనికిరాని వస్తువులను, ఇట్టి పరిసరాల్లో లేకుండా చూసుకోవాలన్నారు. తొట్టిలో ఉన్న పాత నీటిని తొలగించి కొత్తనీటిని నింపుకోవాలన్నారు. ఇలా ఎప్పటికప్పుడు పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులు దరిచేరవన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు పుల్లమ్మ, రాదా, ఆశా రుక్మిణి, సిబ్బంది పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలమ్మితే చర్యలు..

**-విత్తనాల దుకాణాలను తనిఖీ చేసిన**

**- ఇంటర్నల్ స్క్వాడ్ తాతారావు..**






అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– దుకాణదారులు రైతులకు నకిలీ విత్తనాలు అంటగడితే చట్టపరమైన చర్యల తీసుకుంటామని ఇంటర్నల్ స్క్వాడ్ (మణుగూరు ఏడిఏ) తాతారావు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని పలు విత్తనాలు, ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, బిల్ పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాలలో రైతులు విత్తనాలు కొనుగోలు చేస్తే తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని, లూజ్ సంచుల్లో ఉన్న విత్తనాలను రైతులు కొనుగోలు చేయవద్దని, రైతులు తీసుకున్న బిల్లులను పంటకాలం పూర్తి అయ్యేవరకు జాగ్రత్త భద్రపరచుకోవాలన్నారు. ఎరువులను డిబిటి మిషన్ ద్వారానే మాత్రమే విక్రయాలు జరగాలని షాప్ యజమానులను ఆదేశించారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా ఆధార్ కార్డు తెచ్చుకోవాలని సూచించారు. ఆయన వెంట మండల వ్యవసాయ అధికారి జి అనుష ఎఇఓ ప్రశాంత్, డీలర్లు, రైతులు, తదితరులు అన్నారు.

# లాల్ మహ్మద్ నగర్ లో బడి బాట కార్యక్రమం.

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని లాల్ మహ్మద్ నగర్,బొల్లి నగర్ లలో శుక్రవారం బడిబాట కార్యక్రమం జరిగింది. బడిబాట కార్యక్రమంలో బడి బయట ఉన్న పిల్లలందరినీ పాఠశాలలో నమోదు చేయిస్తామని ప్రతిజ్ఞ చేశారు.సంఘ సభ్యులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులు, పాత విద్యార్థులులతో బడిబాట అవగాహన ర్యాలీ నిర్వహించారు.గ్రామ సమాఖ్య పరిధిలో బడి బయటి పిల్లలను, చదువు కుంటూ మధ్యలో మానివేసిన వారిని, అసలు బడికి రాని పిల్లలను ,తరగతి లో పేరు నమోదై ఎక్కువ కాలం బడికి పోకుండా ఉన్న పిల్లలను, బాల కార్మికులను గుర్తించి పాఠశాలలో చేర్పించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. బడి బయట ఉన్న పిల్లల తల్లి దండ్రులకు, రథసారథి గ్రామ సమాఖ్య సమావేశం ఏర్పాటు చేసి సంఘ సభ్యులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో 21పిట్ జెడ్ పీ హై స్కూల్, ఎం పి ప్రైమరీ స్కూల్, హెడ్ మాస్టర్ సీ హెచ్ రమేష్ ,టీచర్లు సుజాత,కిరణ్, కృష్ణ కుమారి,పీఈటి శంకర్, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ చంద్రు రమణ, రథసారథి గ్రామ సమాఖ్య వీఓఏ సుల్తానా మహిళా సంఘాల సభ్యులు, రథసారథి గ్రామ సమాఖ్య సభ్యులు జాడి సారమ్మ , నెమిళ్ల సునిత, గూళ్ళ నిర్మల, జరీనా, బాయి శ్రీలత,కళ్ళేపల్లి వెంకటబాయి, ఇర్ప చుక్కమ్మ, గడ్డం మంగ, బాసపాక లావణ్య,అమరాజు హైమవతి,షబానా,చింతల అనితా మమత, బడి ఈడు పిల్లల తల్లిదండ్రులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పాడిపంటలతో సమృద్ధిగా వర్ధిల్లాలి

**రైతుకు ఖరీఫ్ బాసట**
**అంతా సుఖ సంతోషాలతో జీవించాలి**
**ఘనంగా ఏరువాక చేయాలి**
**వ్యవసాయ పనులకు మార్గదర్శి మృగశిర**
**ఖమ్మం జిల్లా ప్రజలకు మృగశిర కార్తె పండుగ శుభాకాంక్షలు తెలిపిన**
**మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**



ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్ జూన్ 07 :రుతు సంబంధ మైన మృగశిర కార్తె పండుగను పురస్కరించుకుని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఉభయ ఖమ్మం జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఇక్కడ ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు.రోహిణి కార్తెలో రోళ్ళు పగిలే ఎండలతో సతమతమయ్యే జీవకోటికి ఈ మృగశిర కార్తె లో వచ్చే నైరుతి రుతుపవనాలతో రైతులు ఘనంగా ఏరువాకను ప్రారంభించి,సమృద్ధిగా పంటలు పండించాలని నామ ఆకాంక్షించారు. తొలకరి జల్లులు పులకరింతతో పుడమి పులకించి, పాడి పంటలు వృద్ధి చెందాలని, ఈ ఖరీఫ్ లో రైతులకు రుతు పవనాలు బాసటగా నిలిచి, సిరుల పంట రాసులతో అంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నారు. ప్రతి ఒక్కరికి నూతన లక్ష్యాలు సిద్ధించాలన్నారు. మృగశిర కార్తె వచ్చిందంటే రైతులకు, సమస్త ప్రాణ కోటికి , సకల జనుల కు ఎంతో ఊరట కలుగుతుందన్నారు. ఈ కార్తెను రైతులు ఏరువాక సాగే కాలం అని కూడా అంటారని, ఈ కాలంలో రుతుపవనాలు వేగంగా విస్తరించి, పొలాలు దుక్కి దున్ని పంటలు వేస్తారని పేర్కొన్నారు. తొలకరి వర్షాలకు పుడమి పలకరించి, పంటలు సమృద్ధిగా పండుతాయని ఆకాంక్షించారు.వ్యవసాయ పనులు ప్రారంభానికి సూచనగా జరుపుకునే పండుగ కావడం వల్ల రైతులు భక్తి శ్రద్ధలతో ప్రకృతిని ఆరాదిస్తారని చెప్పారు. అన్నదాతలకు, గ్రామీణ ప్రజానీకానికి నిత్య జీవనోపయోగిగా, వ్యవసాయ పనులకు మార్గదర్శిగా ఈ కార్తె ఉపయోగపడుతుందని అన్నారు. భూమంతా చల్లబడు తుందన్నారు..వర్షాకాలంలో సోకే వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని నామ పేర్కొన్నారు.

# బోనకల్ లో ఎన్డిఏ కూటమి గెలుపు సంబురాలు

సూర్య బ్యూరో/బోనకల్, (మేజర్ న్యూస్):ఏపీ లో ఎన్డిఏ కూటమి విజయం సాధించడం పట్ల బోనకల్ లో గురువారం రాత్రి తెదేపా, జనసేన, భాజాపా, ఎమ్మార్పిస్ నాయకులు విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. బాణసంచా పేల్చి స్వీట్లు పంచారు. సంబురాలు చేసుకున్నారు. తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ... ఏపీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ పై ఎన్డిఏ కూటమి గెలుపు చారిత్రాత్మకం అన్నారు. చంద్రబాబు పాలనలో ఆంధ్రాలో సరికొత్త అధ్యాయం ప్రారంభమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు రావుట్ల సత్యనారాయణ, మరీదు బరకయ్య, నందమూరి సత్యనారాయణ, గుగులోతు నాగేశ్వరావు, వీరపనేని అప్పారావు, గంగుల నాగయ్య, మంద అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# బడిబాట కార్యక్రమం చేపట్టిన ఉపాధ్యాయులు

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): ప్రభుత్వ ఆదేశాల మేరకు గురు, శుక్రవారాల్లో 6ఏళ్ల నుండి 14 సంవత్సరాల లోపు బాలలందరూ బడులలో చేరే విధంగా ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలోని ఉపాధ్యాయులు చేపట్టారు. ఉపాధ్యాయులు ఇంటింటికి తిరిగి ప్రభుత్వ విద్యార్థులకు ప్రభుత్వం కల్పించే ఉచిత విద్య, యూనిఫామ్, మధ్యాహ్న భోజనం వంటి సదుపాయాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా సర్కార్ బడులలో నాణ్యమైన విద్యను అందించనున్నట్లు, ప్రభుత్వ బడుల ప్రాధాన్యతను వివరించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు ఇంటింటికి వెళ్లి బడి ఈడు పిల్లలను గుర్తించారు.



## ప్రజలను చైతన్య వంతులు గా తీర్చి దిద్దాలి
### మాచర్ల భారతి



పెనుబల్లి సూర్య మేజర్ .ప్రజాతంత్ర శక్తుల బలోపేతం చేయడమే సిపిఎం లక్ష్యం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి పిలుపు నిచ్చారు. శుక్రవారం లంకపల్లి పిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో రెండవ రోజు రాజకీయ శిక్షణ తరగతులు సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాచర్ల భారతి మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులు రైతులు మధ్యతరగతి ప్రజలను సంఘటితం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని అన్నారు. కారల్ మార్క్స్ రచించిన కమ్యూనిజ భావజాలాన్ని ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. పెట్టుబడిదారులు భూస్వాముల విధానాన్ని ప్రజల్లో చైతన్యవంతులుగా ఆలోచింపజేసేందుకు కృషి చేయాలి అన్నారు. స్వాతంత్రం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్న నిరుద్యోగులకు ఉపాధి లేక మెరుగైన విద్య వైద్యం లేక అనేకమంది ప్రజలు దుర్భర జీవితాన్ని గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు, గుడిమెట్ల బాబు, చలమాల నరసింహారావు, నల్లమల అరుణ ప్రతాప్, మిట్టపల్లి నాగమణి, కండ సత్యం, తడికమల చిరంజీవి, కొప్పుల వెంకటేశ్వరరావు, సోమయ్య, చిలక రామచంద్ర,నాగా, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## బడిఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలి:ఎంపిడిఓ శ్రీనివాస్



అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-బడిఈడు పిల్లలందరిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని అందుకు అందరూ సమిష్టిగా కృషి చేయాలని ఎంపిడిఓ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన బడిబాట మండలస్థాయి సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. 6వ తేదీనుండి 19వ తేదీవరకు ప్రతిరోజు ప్రతి హేబిటేషన్ లోనూ బడిబాట కార్యక్రమాలను నిర్వహించాలని అంగన్వాడీ కార్యకర్తలు, ఐకెపి విఒలు, ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించాలని అన్నారు. కాంప్లెక్స్లకు ప్రధానోపాధ్యాయులు ప్రతిరోజు నివేదికలను పంపాలని అన్నారు. మండల నోడల్ అధికారి ప్రసాదరావు బడిబాట షెడ్యూల్ను వివరించారు. ఐకెపి ఎపిఎం వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు తెరిచేనాటికి యూనిఫాం అందించడానికి సన్నాహాలు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా అశ్వారావుపేట జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల వారు ముద్రించిన బడిబాట కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు, సిఆర్పిలు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఐకెపి సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా



అశ్వారావుపేట సూర్య, (మేజర్న్యూస్)-అఖిలభారత ప్రగతి శీల రైతు సంఘం (ఏఐపీకేఎస్)ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోకినెపల్లి ప్రభాకర్, అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంగాల కల్లయ్య, సిపిఐ ఎంఎల్ – మాస్ లైన్ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు లు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్లో ఏకకాలంలో రైతులకు రూ. 2లక్షలు రుణమాఫీ చేయాలని, రైతులకు అన్ని రకాల పంటలకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు, మినీ ట్రాక్టర్స్ 50 శాతం సబ్సిడీపై ఇవ్వాలని కోరారు. జనుము విత్తనాలతో పాటు అన్ని రకాల విత్తనాలు ఎరువులు, పురుగు మందులు 50శాతం సబ్సిడీతో మరియు వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు వ్యవసాయ పరికరాలు మినీ ట్రాక్టర్లు సబ్సిడీతో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దర్మల శ్రీరాములు, కంగాల భూలక్మి, కారం మల్లేష్, గొంది లక్ష్మణ్ రావు, కంగాల గోవింద్ రావు, కొర్రి రాజు, దర్మల రాంబాబు, సోడెం మల్లేష్, వాసం జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో నాలుగు మూగ జీవాల మృతి

**సూర్య బ్యూరో/తిరుమలాయ పాలెం మేజర్ న్యూస్ :-**



తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో విద్యుదాఘాతంతో గత రాత్రి నాలుగు మూగ జీవాలు మృతి చెందాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జల్లెపల్లి గ్రామానికి చెందిన జల్లేపల్లి గ్రామానికి చెందిన మేకల యాలాద్రి చెందిన గేదె రేఖ రామారావు తురక వెంకన్న బానోత్ హరి సింగ్ చెందిన మూడు ఆవులు గ్రామ శివారులో మేత కు వెళ్ళగా గత రాత్రి భారీగా వీచిన గాలులకు విద్యుత్ స్తంభం వైరు తెగి కింద పడటం తో విద్యుత్ వైర్ తగిలి పశువులు అక్కడికక్కడే మృతి చెందాయి వీటి విలువ సుమారు రెండున్నర లక్షల రూపాయలు విలువ ఉంటుందని బాధితులు తెలిపారు
విద్యుత్ షాక్ పశువులు మృతి చెందడం తో మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ సంఘటన స్థలాన్ని సందర్శించి నష్టపోయిన బాధితులకు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందించే విధంగా కృషి చేయనున్నట్లు మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ తెలిపారు

# ఎన్నికల కోడ్ ఎత్తివేశారు సమస్యలు పరిష్కరించండి!

**– సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ఆంతోటి**



మణుగూరు,సూర్య(మేజర్‌న్యూస్) – కేంద్ర ఎన్నికల కమిషన్ విధించిన ఎన్నికల కోడ్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి) ఎత్తివేసిన నేపథ్యంలో సాధారణ పరిపాలన కొనసాగింపునకు మార్గం సుగమం అయింది కనుక ఏరియా సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని కోరుతూ సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆంతోటి నాగేశ్వరరావు సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. శుక్రవారం ఏరియా ఎస్టు జిఎం డి శ్యాంసుందర్ ని కలిసి సమస్యలు విన్నవించారు. ముందుగా మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు సంబంధించి రైట్స్ ఆఫ్ రిజర్వేషన్ (ఆర్ ఓ ఆర్) యాక్టింగ్ ఫ్యానల్. ప్రమోషన్ పాలసీ ఇతర సమస్యల పైన చర్చించడం జరిగిందని, ఎస్ఓటు జిఎం సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు, సెంట్రల్ కమిటీ మెంబర్ జిమ్మిడి మల్లేష్, ఎం రవి మధుసూదన్(చిన్ని) సుమన్, మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ శనిగరపు కుమారస్వామి, డివైఎఫ్ఎం పసుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పట్టణ అద్యక్షుడు నాందేండ్ల శ్రీనివాస్ రెడ్డి సిపిఐ లో చేరిక



ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)– బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నాందేండ్ల శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీలో చురుకుగా పాల్గొని పట్టణ పార్టీని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ సహకారంతో పట్టణ పార్టీని ముందుకు నడిపించిన శ్రీనివాస్ రెడ్డి నేడు ఆపార్టీకి రాజీనామా చేసి సిపిఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఇల్లందు విట్టల్ రావు భవన్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన పార్టీ యూనియన్ కౌన్సిల్ సంయుక్త సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు మిర్యాల రంగయ్య, రాష్ట్ర సమితి సభ్యులు సారయ్యలు పాల్గొని సిపిఐ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాదెండ్ల శ్రీనివాస రెడ్డికి పార్టీ కండవ కప్పి సిపిఐ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం జరిగిన సమావేశంలో మిరియాల రంగయ్య సారయ్యలు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలు ప్రజాస్వామ్యానికి పట్టం కట్టారని నియంతృత్వ రాచరికవిధానాలకు స్వస్తి పలికారని బిజెపి, ఆర్ఎస్ఎస్ ను ప్రజలు వ్యతిరేకిస్తున్నారని పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు చూస్తే అర్థమవుతుందని 350 నుండి 400 సీట్లు వస్తాయన్న బిజెపి గొంతు మూగబోయిందని సొంతగా అధికారంలోకి వస్తామని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కూడా మారుస్తామని రిజర్వేషన్లను ఎత్తివేస్తామని గొంతు చించుకొని ప్రచారం చేసిన బిజెపి అహంభావానికి అహంకారానికి ప్రజలు ఓటుతో సమాధానం చెప్పారని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ మునుగోడులో బిఆర్ఎస్ పార్టీతో కలిసి పోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఆ ప్రభావమువలననే బిజెపి తెలంగాణలో బలహీన పడిందని మరల పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది సీట్లు గెలుచుకొనే అవకాశం బిఆర్ఎస్ పార్టీ కల్పించిందని, బీజేపీ ఉనికిని చాటుకునే ప్రయత్నంచేస్తుందని తెలంగాణ రాష్ట్రంలో కమ్యూనిస్టుల ప్రభావం ఉన్నంతవరకు అది సాధ్యం కాదని అన్నారు.టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ పార్టీగా పేరు మార్చుకున్న తర్వాత దేశంలోనే తమ పార్టీ రాజకీయాలను ప్రభావితం చేస్తాయని బీరాలు పలికిన కెసిఆర్ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో సతికిలపడ్డాడని, ఉట్టికి గర్లేనమ్మ ఆకాశానికి ఎగిరినట్లు రాష్ట్రాన్ని దోచుకున్నది చాలక దేశాన్ని కూడా దోచుకోవాలని ఆశపడ్డ కేసీఆర్ కి ప్రజలు సరైన బుద్ధి చెప్పారని, బిఆర్ఎస్ ఓట్లు క్రాసింగ్ చేసి రాష్ట్రములో బిజెపి బలపడేందుకు రహస్య ఒప్పందాలు చేసుకున్నారని అన్నారు.ఎన్నికల్లో డబ్బుల ప్రభావం వల్ల కమ్యూనిస్టులు తమ బలం ఉన్న స్థానాలను కూడా ఇతరులకు వదులుకునేటువంటి పరిస్థితి ఏర్పడిందని ఏన్ని ప్రభావాలున్న కమ్యూనిస్టులుగా తమ ప్రయత్నంలోపం ఉండకూడదని, మనం ఎప్పుడు ప్రజల్లో ఉండి వారి సమస్యలపట్ల స్పందించి పోరాటాల ద్వారా ప్రజల అభిమానాన్ని చురగొనాలని, అందుకోసం మనం పార్టీని ప్రజా సంఘాలని బలోపేతం చేసుకోవాలని సంఘటిత అసంగటి తరంగ కార్మికులను మరింత చైతన్యవంతులను చేస్తూ ఉద్యమాలతో సమస్యలు పరిష్కరించాలన్నారు. ఇల్లెందు పూసపల్లి ఓసి కోసం కార్మికులు ఉద్యమ బాట పట్టాల్సినటువంటి ఆవశ్యకత ఉందని దానిని మనం సాధించుకోలేకపోతే ఇల్లందు మనుగడ ప్రశ్నార్థకమవుతుందని, అందుకు అందరూ ఐక్యంగా పోరాటాలు చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవర కొండ శంకర్, సిపిఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్య,మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి నజీర్ అహ్మద్,బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, గిరిజన సంఘం నాయకులు గుగ్లోత్ కృష్ణ, గడిదాసు నాగేశ్వరరావు,కొరిమి సుందర్, సంజీవ చారి,జయరాజ్, మంచాల వేంకటేశ్వర్లు, కౌన్సిలర్ కుమ్మరి రవీందర్,వడ్ల శ్రీనివాస్, కనకతారా,శ్రీలక్ష్మి, సరిత లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విప్లవోద్యమం లో ఈసం భద్రన్న కృషి అజరామం



**–మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య.**

ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)– విప్లవానికి అంకితమై పేద ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిర్బంధాలను అక్రమ కేసులను ఎదుర్కొని ప్రజా ఉద్యమాల్లో ముందు నడిచిన ఈసం భద్రన్న మరణం విప్లవోమానికి తీరని లోటు అని, విప్లవోద్యమంలో ఆయన కృషి అజరామమని చరిత్రలో మరువలేని నాయకుడిగా ఈసం భద్రన్న నిలిచిపోతాడని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సీపిఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, నాయిని రాజు అన్నారు. శనివారం మాణిక్యరం గ్రామంలో ఈసం భద్రన్న భౌతిక దేహం పై ఎర్ర జెండాను కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈసం భద్రన్న సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా డివిజన్ నాయకులే కాకుండా సుదీర్ఘకాలం అజ్ఞాత దళాల్లో పనిచేసి జీవితకాలమంతా పేద ప్రజల కోసమే అంకితం చేసి విప్లవోద్యమంలో ప్రయాణించి నిర్బంధాలను,అక్రమ కేసులను, కష్టాలను ఇష్టంగా భరించి ఏనాడు అలసిపోకుండా త్యాగం చేసేందుకు ముందుకు వచ్చిన ఈసం భద్రన్న నేడు మనకు దూరం కావడం బాధాకరమని వారు అన్నారు. ఇల్లందు ప్రాంతంలో పేద ప్రజల అభ్యున్నతికి పాటుపడుతూ వారి కష్టాల్లో చేదోడుగా ఉంటూ పోడు భూమి పోరాటం,తుని కాకు పోరాటం,రోడ్డు రవాణా,మంచినీరు విద్యా వైద్యం అభివృద్ధి కోసం జరిగిన పోరాటాల్లో ఈసం భద్రన్న ప్రముఖ పాత్ర పోషించాడని వారు తెలిపారు. కామ్రేడ్ ఈసం భద్రన్న ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా ఉద్యమాలలో కొనసాగడమే భద్రన్నకు నిజమైన నివాళి అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్, బుర్ర వెంకన్న, వి.అజయ్, బండారి సత్యం తులిష్యా, నరసయ్య, మోడెం రాంబాబు, జూకంటి గాంధీ ముడిగ బుచ్చి రాములు, జనగం కోటేశ్వరరావు, తదితరులు తరులు పాల్గొన్నారు.

## హక్కుపత్రాలు పొంది అడవిని ఆక్రమిస్తే చర్యలు తప్పవు

**– చంద్రుగొండ రేంజర్ ఎల్లయ్య**



చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)– ప్రభుత్వం ద్వారా అక్కుపత్రాలు పొందిన వారు కొందరు అటవీ ప్రాంతాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని, అలా చేస్తే సహించేది లేదని వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని చంద్రుగొండ అటవీశాఖ రేంజర్ ఎల్లయ్య హెచ్చరించారు. శుక్రవారం చంద్రుగొండ లోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రుగొండ రేంజ్ పరిధిలో ఇప్పటి వరకు 1,041 మందికి 1677 ఎకరాల 70 కుంటలకు, ప్రభుత్వం హక్కు పత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. వీరిలో చాలామంది అటవీ ప్రాంతంలోకి అక్రమంగా చొరబడేందుకు ప్రయత్నిస్తున్నారని అలా చేయడం నేరమన్నారు. ప్రభుత్వం మీకు కేటాయించిన భూమికి హద్దులు గుర్తించుకొని అక్కడే ఉండాలన్నారు. రేంజ్ పరిధిలోని నామవరం, కంపగూడెం, గ్రామాలకు చెందిన గిరిజనులు 94 ఎకరాల ప్లాంటేషన్ ని మూడు సంవత్సరాల నుంచి అక్రమంగా నరికేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ ప్రాంతాన్ని అక్రమంగా ఆక్రమించి పోడు నరికితే చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వం పోడు భూములను గుర్తించి అక్కుపత్రాలు జారీ చేసిందని. దాన్ని సాకుగా పెట్టి పోడు నరికితే అటవీ సంరక్షణ చట్టం కింద కేసులు పెడతామన్నారు.

## విద్యుత్ మరమ్మత్తుల దృశ్య సరఫరాలో అంతరాయం



చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)– నేడు ఉపకేంద్రంలో విద్యుత్ మరమ్మత్తులు దృశ్య చంద్రుగొండ మండలంలో కొన్ని ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగునుందని విద్యుత్ శాఖ ఏఈ ఎంఎల్ నరసింహారావు శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. మండల కేంద్రంలోని 33/11 కెవి ఉపకేద్రం లో మరమ్మత్తులు దృశ్య శనివారం చంద్రుగొండ, అయ్యన్నపాలెం, దామరచర్ల, తిప్పనపల్లి, సత్యనారాయణపురం, దుబ్బతండ, రావికంపాడు, బాలికుంట, బెండలపాడు, గుర్రాయగూడెం, గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఈ గ్రామాలకు చెందిన వినియోగదారులు సహకరించాలని కోరారు.

## దశ దిన కర్మలకు బియ్యం వితరణ

పినపాక, సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోదేం వీరయ్య, పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో పినపాక మండలం మల్లారం గ్రామానికి చెందిన నల్ల శాంత గత కొద్ది రోజుల క్రితం అనారోగ్య కారణంతో మరణించారు. ఆ నిరుపేద కుటుంబానికి తన వంతు సహాయం గా దశదిన కర్మలకు 25 కేజీల బియ్యం వితరణగా అందించి వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు జాడి రాంబాబు, కొమరం వెంకటేశ్వర్లు, సాయి, చంటి తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయం భూముల కౌలు పై వివాదం...!

**ఎకరానికి రూ.5 వేల చెల్లించాలన్న అధికారులు**
**రూ.1000 కంటే చెల్లించలేమన్న గిరిజన రైతులు...**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
ల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం కు చెందిన భూములు కౌలు పై వివాదం చోటు చేసుకుంది. నేలకొండపల్లి లోని దేవాలయం కు మంగాపురంతండా లో 130 ఎకరాలు భూమి ఉంది. కాగా కౌలు ప్రతీ ఏటా ఎకరానికి రూ.1,000 చెల్లిస్తున్నారని,ఈ ఏడాది సాగు కౌలు పెంపు కోసం శుక్రవారం గ్రామంలో రైతులతో సమావేశం ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ సులోచన ఆధ్వర్యంలో రైతులతో సమావేశం ను నిర్వహించారు.ఈ సీజన్ లో ఎకరానికి దాదాపు రూ.5 వేల వరకు చెల్లించాలని కోరారు.కాగా రైతులు ఎట్టి పరిస్థితులలో రూ.1000 కంటే రూపాయి కూడ పెంచేది లేదని తెల్చి చెప్పారు.దీంతో అధికారులు కూడా పెంచేది లేదని తేల్చి చెప్పారు. దీంతో అధికారులు ప్రభుత్వ ఆదేశాల మేరకు కౌలు పెంచాల్సిందేనని అన్నారు. దీంతో రేట్లు అరుపులు కేకలతో సమావేశం వేడెక్కింది. ధారావత్ రాధాకృష్ణమూర్తి మాట్లాడుతూ... ఏళ్ల తరబడి తాత ముత్తాతల నుంచి బీడు భూములను సొంత ఖర్చులు పెట్టి బాగు చేసుకుని సాగు చేసుకుంటున్నామని వాపోయారు. దాదాపు 60 ఏళ్ల నుంచి తమ కుటుంబీకులు సాగు చేసుకుంటున్నామని, అందుకే ప్రభుత్వం తమకు రుణాలు బావులకు కరెంటు సౌకర్యం తదితర సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. ఆ భూములు సాగు చేసుకుంటున్నా రైతులకు పట్టాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు. భూములను స్వాధీనం చేసుకుంటామని అనడంతో రైతులు ఆగ్రహించారు. మా భూములు జోలికి వస్తే ఎంత ఎవరికైనా వెళ్తామని హెచ్చరించారు. దీంతో దేవదయ శాఖ అధికారులు చేసేదిలేక సమావేశం నుంచి వెళ్లిపోయారు. ఈ సమావేశంలో దేవదయ శాఖ ఇన్స్పెక్టర్ సమత, ఈవో కే శ్రీకాంత్,చంద్రశేఖర్, మీద దేవాలయ సిబ్బంది, అర్చకులు గ్రామానికి చెందిన గిరిజన రైతులు ధారావత్ రాధాకృష్ణమూర్తి, నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, శ్రీనివాసరావు,సుకో, ధారావత్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కుట్టుమిషన్ అందజేత



**వైరాసూర్యమేజర్ న్యూస్:** మహిళలకు పేదలకు వివిధ రకాలుగా తోడ్పాటు ఇవ్వటంలో భాగంగా లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు గత 18 సంవత్సరాలుగా నిర్వహించడం జరుగుతుందని ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ అన్నారు లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన స్థానిక కొమిరిశెట్టి శ్రీధర్ ఇంటివద్ద కొమిరిశెట్టి శ్రీధర్ పుష్పావతి గార్ల దాతృత్వంతో జింకల గూడెం కు చెందిన నిరుపేద మహిళకు జీవనోపాధి నిమిత్తం కుట్టు మిషన్ అందజేస్తూ ఆయన మాట్లాడినారు అనంతరం మరొక ముగ్గురు నిరుపేద మహిళ మరియు నిరుపేద వృద్ధులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసినారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు మాట్లాడుతూ కొమిరిశెట్టి శ్రీధర్ గతంలో కూడా పలు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటుగా మరికొన్నింటిలో తన భాగస్వామ్యాన్ని అందించారని వారు మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు కొమిరిశెట్టి శ్రీధర్ పుష్పావతి జిఎంటి కోఆర్డినేటర్ యు .శ్యాంబాబు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు, జవ్వాజి కృష్ణ తేజ, సింధు, యక్షిత్ సౌర్య కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి కొల్లా రాంబాబు నూకల శ్రీనివాసరావు, మరికంటి రాంగోపాల్, వజినేపల్లి చక్రవర్తి, కాటేపల్లి రామకృష్ణ, కాటేపల్లి ఉపేందర్ రావు, విజయ నాగమణి, సునీత, నాళ్ళ గంగాధర్, గంజి ఉపేందర్ ,గోపి తదితరులు పాల్గొనినారు.

## తీన్మార్ మెల్లన్న గెలుపు ప్రజాస్వామ్య విజయం



సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్ నల్గొండ - వరంగల్- ఖమ్మం పట్టభద్రుల ఎం.ఎల్.సి ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి "తీన్మార్ మల్లన్న గెలుపొందడం ప్రజాస్వామ్య విజయమని 'సత్తుపల్లి మండల, కాంగ్రెస్ %దీ.జ% సెల్ అధ్యక్షుడు "చీళ్ళు నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కె.సి.ఆర్ నియంత పాలనపై అలుపెరగని పోరాటం చేసి, ప్రజల్లో చైతన్యం నింపిన మల్లన్న పై దుష్ప్రచారం గావించిన, కే.టి.ఆర్ డబ్బు వెదజల్లినా, పట్టభద్రులు లొంగకుండా, "మల్లన్న ను విజయపథంలో నడిపిన తీరు అభినందనీయమన్నారు. ఈ విజయానికి సహకరించిన ఎం.ఎల్.ఏ డా.మట్టా రాగమయి,రాష్ట్ర నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## బడిబాట లో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి

### ఐసీడీఎస్ ఏసీడీపీవో కనకదుర్గ



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడిబాట కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని ఐసీడీఎస్ తిరుమలాయపాలెం ప్రాజెక్ట్ ఏసీడీపీవో కనకదుర్గ సూచించారు.మండలం లోని మంగాపురంతండా లో శుక్రవారం అంగన్వాడీ కేంద్రం ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి బడిలో చేర్పించేందుకు కార్యక్రమం ద్వారా కార్యక్రమం ను చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థ తల్లిదండ్రులలో చైతన్యం తీసుకొచ్చి బడిలో చేర్పించే విధంగా కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు.ప్రభుత్వం అందించే సౌకర్యాలను వినియోగించుకోవాలని అన్నారు.అదే విధంగా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారుల ను చేర్పించాలని కోరారు.ప్రభుత్వం పాఠశాలలు,అంగన్వాడీ కేంద్రాలలో అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పార్వతి, అంగన్వాడి టీచర్స్,కోటమ్మ,పద్మ, భూక్య అరుణ తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల కౌలు వేలం వాయిదా..!

### గ్రామంలో టమకా వేయించాలి

**భూముల పెండింగ్ కౌలు పై ఫిర్యాదు**

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రలలోని శ్రీ భీమేశ్వరస్వామి దేవాలయం కు చెందిన షాపులు కౌలు కు నిర్వహించిన బహిరంగ వేలం వాయిదా వేశారు. దేవాలయం లో శుక్రవారం నిర్వహించిన కౌలు హక్కు బహిరంగ వేలం కు ఇరువురు మాత్రమే హజరైయ్యారు.దీంతో గ్రామానికి చెందిన కొంత మంది వేలం పాట లో పాల్గొని దేవాదాయ శాఖ అధికారులను నిలదీశారు. ఎలాంటి సమాచారం లేకుండా వేలం పాట నిర్వహించటం సరికాదని వాదనకు దిగారు.ఇది ఇలా ఉండగా వేలం పాట రెండేళ్ల కు కాకుండా మూడేళ్ల వరకు నిర్వహించాలని కొంత మంది కోరటంతో ఎట్టకేలకు వేలం పాట ను వాయిదా వేస్తున్నట్లు దేవాదాయ శాఖ -కార్యనిర్వహణాధికారి కాముని శ్రీకాంత్ ప్రకటించారు. ఇది ఇలా ఉండగా...సామాజిక కార్యకర పసుమర్తి శీనివాస్ మాట్లాడుతూ... దేవాలయం కు చెందిన భూముల వేలంపాట తట్టించుకుని దాదాపు మూడు లక్షల వరకు చెల్లించలేదని రికవరీకి చర్యలు తీసుకోవాలని ఈవోను కోరారు. అదేవిధంగా అలా పెండింగ్ ఉంటే వారిని పాటలు పాల్గొనకుండా చూడాలని కోరారు.దేవాలయం ఆదాయం కోల్పోకుండా అభివృద్ధికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఈఓ శ్రీకాంత్, అర్చకులు లక్ష్మీ నరసింహ స్వామి, తూపురాని మధుసూదనాచార్యులు, పడవడిగంటి శివయ్య, దేవాదాయ శాఖ సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.



# అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో వేగం పెంచి త్వరిత గతిన పూర్తి చేయాలి





### - జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్




ఖమ్మం, (సూర్య బ్యూరో): అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో వేగం పెంచి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ చింతకాని మండలం రాఘవాపురం, లచ్చగూడెం, నేరడ, నాగిలిగొండ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను తనిఖీ చేశారు. పాఠశాలలకు మంజూరు నిధులు, చేపట్టిన పనులు, పూర్తయిన పనులు, ఇంకనూ పూర్తి కావాల్సిన పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. అడ్వాన్స్ ఎంత అందినది, పనులు పూర్తయిన వాటి విలువ వివరాలు అడిగారు. పూర్తయిన పనులకు వెంటనే బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యుద్దీకరణ, టాయిలెట్ బ్లాకులు, త్రాగునీటి సరఫరా పనులు పరిశీలించారు. టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. పాఠశాల ప్రవేశ ద్వారం, పాఠశాల లోపల వీధి దీపాలు అమర్చాలన్నారు. పాఠశాలల పునఃప్రారంభంలో వచ్చే పిల్లలకు తమ పాఠశాలలో స్పష్టమైన మార్పు రావాలన్నారు. పాఠశాలల్లో నమోదులు పెరిగేలా బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంలో బోధన జరుగుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రుల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. పాఠశాలల ప్రహరీ గోడల నిర్మాణాలకు ప్రతిపాదనలు సమర్పించవల్సిందిగా అధికారులను ఆదేశించారు.కలెక్టర్ తనిఖీల సందర్భంగా డిఇఓ సోమశేఖరశర్మ, ఎంపిడివో రామయ్య, తహసీల్దార్ రమేష్, ఎంఇఓ శ్యామ్సన్, ఎంపిఓ రవీంద్ర ప్రసాద్, ఇడబ్ల్యుయు ఐడిసి గంగ ప్రసాద్, పాఠశాల హెచ్ఎంలు కిషన్ రావు, హుస్సేన్, కుమారస్వామి, శ్రీనివాసరావు, చంద్రశేఖర్, సురేష్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాల కనుగుణంగా పగడ్బందీ గా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్




ఖమ్మం, (సూర్య బ్యూరో): జూన్ 9న నిర్వహించనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆదేశాలకనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫ్లయింగ్ స్క్వాడ్స్, డిపార్ట్మెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లకు గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షల నిర్వహణపై చేపట్టిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని, సూచనలు చేశారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నియమ నిబంధనల ప్రకారం గ్రూప్-1 ప్రిలిమినరీ పరిక్షల నిర్వహణ చేయాలని అధికారులను ఆదేశించారు. మొదటి సారిగా బయోమెట్రిక్ పద్ధతిన పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. జిల్లాలో మొత్తం 52 సెంటర్లు ఏర్పాటు చేయగా, 18403 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవనున్నట్లు ఆయన అన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒక రోజు ముందే తమ పరిక్ష కేంద్రాన్ని తెలుసుకోవాలని తెలిపారు. అభ్యర్థుల హాల్ టికెట్స్ టిజిఎస్పిఎస్సి సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చునని తెలిపారు. అభ్యర్థులు పరిక్షా కేంద్రానికి ఉదయం 9.00 గంటలకే చేరుకోవాలని అన్నారు. ప్రతి కేంద్రంలో ఉదయం 10.00 గంటలకు గేట్లు మూసివేయాలని అధికారులని ఆదేశించారు. మహిళా అభ్యర్థులను తనిఖీలు చేయడానికి, ప్రత్యేకంగా మహిళా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి పరీక్ష హాలులో వెబ్ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థికి అభ్యర్థికి ఒక మీటరు దూరం పాటించేలా చూడాలని అన్నారు. ప్రతి అభ్యర్థి హాల్ టికెట్ తో పాటు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఆధార్, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి వెంట తెచ్చుకోవాలని తెలిపారు. హాల్ టికెట్ పై అభ్యర్థి ఫోటో సరిగా లేకపోతే గెజిటెడ్ అధికారిచే అటెస్టెడ్ చేయించుకొని, సొంత డిక్లరేషన్ రాసి ఇవ్వాలని, 3 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు తీసుకురావాలని తెలిపారు. ఫ్లైయింగ్ స్కాడ్స్ , డిపార్ట్మెంట్ అధికారులకు కూడా సెల్ ఫోన్ లు అనుమతి లేదని అన్నారు. అభ్యర్థులు షూస్, జ్యూవెల్లరి వేసుకొని రాకూడదని, ఎలక్ట్రానిక్స్ గాడ్జెట్స్, సెల్ ఫోన్లకు, రికార్డింగ్ వస్తువులు, క్యాలిక్యులేటర్, వాచ్, రైటింగ్ ప్యాడ్ లకు అనుమతి లేదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజనల్ కోఆర్డినేటర్లు విజయ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. జాన్ బాబు, ఎస్బిఐటి ప్రిన్సిపాల్ డా. డి. రాజకుమార్, జిల్లా అధికారులు, ఫ్లైయింగ్ స్కాడ్స్, డిపార్ట్మెంట్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కూసుమంచి మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన



ఖమ్మం సూర్య బ్యూరో: తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కూసుమంచి మండలంలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా మండలంలోని నాయకన్ గూడెం, భగత్ వీడు తండా, మంగళి తండా, ఈశ్వర మదారం, రాజుపేట బజార్, రాజు పేట, గోరిలపాడు తండా, హిరామాన్ తండా, పెరిక సింగారం, జక్కేపల్లి, జక్కేపల్లి ఎస్సీ కాలనీ, మల్లేపల్లి, గట్టు సింగారం, గంగబండ తండా, లింగారం తండా, కోక్యా తండా, లోక్యా తండా, నేలపట్ల, అగ్రహారం, మునిగేపల్లి గ్రామాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు నేరుగా మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చని దయాకర్ రెడ్డి తెలిపారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే పీడియాక్టు కేసులు.. డి ఏ ఓ విజయనిర్మల



**ఖమ్మం,సూర్య బ్యూరో ...** విత్తనాలు విక్రయుంచె డీలర్లకు స్టాక్ రిజిస్టర్,బిల్ బుక్స్,ఇన్వాయిస్ లేకపోతే కఠిన చర్యలు తప్పవని డిఏవో విజయనిర్మల ఎచ్చరించారి.మండలంలోని తనికెళ్ల గ్రామంలో ఉన్న విత్తనాల విక్రయ షాపులను శుక్రవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.పలు రకాల సంబంధించిన విత్తన ప్యాకెట్లను పరిశీలించి సంబంధించిన ఇన్వాయిస్, స్టాక్ రిజిస్టర్స్,లాట్ వివరాలు,బిల్ బుక్స్ పరిశీలించారు.అనంతరం డీలర్లకు,రైతులను ఉద్దేశించి పలుససూచనలు చేస్తూ డీలర్లు రోజు తప్పనిసరిగా స్టాక్ బోర్డులో వివరాలు పొందుపరచాలని,ఎం ఆర్ పి ధరలకే విత్తనాలు విక్రయుంచలని అన్నారు.భూమిని సస్య రక్షణ చర్యలు చేపట్టకుండా రైతులు అనేక రకాల కంపెనీ విత్తనాలు వాడిన దిగుబడి రాదని సస్య రక్షణ వల్లనే ఎక్కువ దిగుబడి వస్తుందని తెలిపారు.విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు డీలర్స్ తప్పనిసరిగా బిల్లు ను విధిగా ఇవ్వాలని,విడి ప్యాకిట్లో విత్తనాలు,నకిలీ వాటిని విక్రయుంచితే పిడి యాక్ట్ కేసులు పెట్టి చర్యలు తీసుకు%శీ% టామని ఎచ్చరించారు.ఈ తనిఖీలో వైరా ఏడి ఏ కరుణ,మండల వ్యవసాయాధికారి బాలాజీ,ఏ ఈఓ లు ఉన్నారు.

## స్ట్రాంగ్ రూంలో భద్రపరచిన గ్రూప్ -1 పరీక్షా పత్రాలు

**ఖమ్మం, (సూర్య బ్యూరో):** జూన్ 9న జిల్లాలో నిర్వహించబడు గ్రూప్- 1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించిన ప్రశ్న పత్రాలు, ఎగ్జామ్ మెటీరియల్ జిల్లా నోడల్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. సత్యప్రసాద్, కలెక్టరేట్ లోగల ఖజానా స్ట్రాంగ్ రూమ్ ను సందర్శించి, పోలీసుల పర్యవేక్షణలో స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరచడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అదనపు డిసిపి ప్రసాద రావు, రీజనల్ కో-ఆర్డినేటర్లు డా.జాన్ బాబు, డా. జి. రాజ్ కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం 10 గంటలు సమయం దాటితే పరీక్షా కేంద్రాలకు అనుమతి లేదు

### జిల్లాకలెక్టర్ వి.పి గౌతమ్



ఖమ్మం, (సూర్య బ్యూరో): జూన్ 9న (ఆదివారం) ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు సకాలంలో, ముందస్తుగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.00 గంటల నుండి 10.00 వరకు పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉంటుందని, ఉదయం 9.30 గంటల లోపే పరీక్షా కేంద్రం చేరుకోవాలని, ఉదయం 10.00 గంటల సమయం దాటిన తర్వాత ఎట్టి పరిస్థితిలో అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించి పరీక్షా సమయానికి ముందస్తుగా వచ్చి ప్రశాంతంగా పరీక్ష రాయాలని ఆయన అన్నారు. అభ్యర్థులు తమ వెంట ఒరిజినల్ హాల్ టికెట్ తో పాటు ఒరిజినల్ వ్యాలిడిటి ఫోటో ఐ.డి. గుర్తింపు కార్డ్ తీసుకొని రావాలని ఆయన సూచించారు. బయోమెట్రిక్ 9.30 గంటల నుండి ప్రారంభించబడునని, అభ్యర్థులు బయోమెట్రిక్ వేయకుండా పరీక్షా కేంద్రం వదిలి వెళ్లరాదని, అభ్యర్థులు చేతి వేళ్ళపై ఎలాంటి మెహంది, టాటూలు లేకుండా చూసుకోవాలని ఆయన తెలిపారు. గ్రూప్ - 1 ప్రిలిమ్స్ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు వెళ్లే ముందు తమ హాల్ టికెట్ పై పాస్ పోర్ట్ సైజ్ ఫోటోను తప్పనిసరిగా అతికించాలని, ఈ ఫోటో 3 నెలల లోపు దిగినదే అయి ఉండాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. హాల్ టికెట్ పై ఫోటో అతికించకపోతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడరని, ఈ నిబంధనను హాల్ టికెట్ లో పొందు పరిచినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఒకరోజు ముందుగా అభ్యర్థులు తమ పరీక్షా కేంద్రం వెళ్లి, చూసుకోవాలన్నారు. జిల్లాలో 52 పరీక్షా కేంద్రాలలో 18403 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి వెళ్ళే సమయంలో క్షుణ్ణంగా తనిఖీ చేసి పంపనున్నందున అభ్యర్థులు ఆభరణాలు, ఎలక్ట్రానిక్ వస్తువులు, సెల్ ఫోన్ లు, చేతి గడియారాలు వెంట తీసుకొని రావద్దని, షూస్ ధరించి రావద్దని, పరీక్షా కేంద్రములోకి వెళ్ళిన అభ్యర్థి పరిక్షా సమయం ముగిసేంతవరకు పరీక్షా కేంద్రం వదిలి వెళ్ళుటకు అనుమతించబడరని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.